31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 31 డిసెంబర్ 2025 పేజీలు : 8

## అల్ఫోర్స్‌లో ఘనంగా వైకుంఠ ఏకాదశి



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 30 :** జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్లో గల అల్ఫోర్స్ పాఠశాలలో వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవ దేవాలయాల్లో భక్తులు స్వామివార్లను ఉత్తర ద్వారం నుండి దర్శించుకుంటారని వివరించారు. అనంతరం విద్యార్థులు శ్రీమహావిష్ణువు, లక్ష్మీదేవి రూపంలో సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటిలింగాల పుష్యమాస జాతరపై
## అవగాహన లోపమా ? నిర్లక్షమా?



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 30 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గోదావరితీరం,పార్వతి కోటేశ్వరస్వామి ఆలయంలో అనాది గా వస్తున్న పుష్యమాసంలో వచ్చే ప్రతి ఆది వారం జరిగే జాతర ఉత్సవాల నిర్వాహణను ఆలయకార్యనిర్వాహ కులుకొన్నేళు గాజరుపడంలేదు.ఆలయ అభివృద్ధి కోసం కృషిచేసే ఆలయ కమిటీనిర్వాహ కులు అనాదిగా కొన సాగుతూ వచ్చే ప్రత్యేక ఉత్సవాలకు ప్రచారం చేపట్టి భక్తులకు తగు ఏర్పా ట్లు చేసి ఘనంగా నిర్వ హించి ఆల యానికి ఆదాయం పెంచే విదంగా కృషిచేయాల్సింది పోయి ఈఉత్స వాలపట్లనిర్లక్ష్యం చేయడం విచార కరం.ఆలయ కార్యనిర్వాహ కులకు పుష్యమా స ఉత్సవాలపై అవగాహ నలేదా అంటే ప్రతియేట ఈ ఉత్సవా లు జరపాలని పత్రికల్లో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. కానివీటి పై స్పందనలేదంటే నిర్లక్ష్య మేనని చెప్పవచ్చు పుష్యమాసంలో ప్రతి ఆదివారం జరిగే జాతరకు భక్తులు అధిక సంఖ్యలో నాడు ఎడ్లబండ్లలో భక్తులు గోదావరికి చేరుకొని పుణ్య స్నానాలతోపాటు కోటేశ్వరస్వామి నిదర్శించుకుని,వంటావార్పుతో ఇంటిల్లిపాది ఆనందంగా గడిపేవా రు.ప్రస్తుతం

2లో

## నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగదు

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మంత్రిని కలిసిన తెలంగాణ జర్నలిస్టు సంఘాల జేఏసి



**చురకలు ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 30 :** తెలంగాణలో గతంలో ఇచ్చిన మీడియా అక్రెడిటేషన్ కార్డుల కంటే అధికంగానే ఇస్తామని, నిజమైన జర్నలిస్టులకు తమ ప్రభుత్వ హయాం లో ఎలాంటి అన్యాయం జరగనివ్వ బోమని రాష్ట్ర సమాచార,పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అక్రిడిటేషన్ల జీవో 252 విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఏదైనా పొరపాట్లు ఉంటే త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో సమావేశమై సవరిస్తామని అన్నారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ(టీజేఏ జేఏసీ) నాయకులు మంత్రి పొంగులేటిని కలిసి జీవో 252 సవరణతో పాటు జర్నలిస్టుల ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ...అతి త్వరలో అన్ని జర్నలిస్టు సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని,అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని మరో జీవో తెస్తామని అన్నారు. డెస్క్ లో పనిచేసే వారికి,ఫీల్డ్‌లో పనిచేసే జర్నలిస్టులకు అనేక సంక్షేమ పథకాల ను అంచెలంచెలుగా అందిస్తా మని చెప్పారు.ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,సమాచార పౌరసంబధాల శాఖ స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంకలకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను సమర్పించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 252 మార్గదర్శకాలలోని అభ్యంతరాలను నోటిఫికేషన్‌కు ముందు సవరించాలని, చిన్న పత్రికలు,కేబుల్ ఛానెళ్లతో పాటు ఎంపానల్మెంట్ కాకుండా ఉన్న ఇతర పత్రికలకు సంబంధించిన ప్రతి జర్నలిస్టుకు వారి సీనియారిటీని పరిగణనలోకి తీసుకొని అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని వారు కోరారు.రెండు కార్డుల వ్యవస్థకు బదులుగా,డెస్క్ జర్నలిస్టులకు కూడా జర్నలిస్టుల మాదిరిగానే ఒకే అక్రిడిటేషన్ కార్డు వ్యవస్థను కొనసాగించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు అయిందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు 15 సంవత్సరాల సీనియారిటీ నిబంధన అసంబద్ధమని,ఈ నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని,జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలని,ఇందుకు కోసం వెంటనే ఆయా విభాగాలకు అధికారిక ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు బీమా సౌకర్యం కల్పించాలని,60 సంవత్సరాలు నిండిన జర్నలిస్టు లందరికీ నెలకు రూ. పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని,

2లో

## పేద విద్యార్థులకు చేయూత నివ్వాలి

- ఎమ్మెల్యే సంజయ్ కుమార్




**చురకలు ప్రతినిధి,జగిత్యాల, డిసెంబర్ 30 :** వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూతనివ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోరారు. మంగళవారం పద్మనాయక కల్యాణ మండపంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వెలమ సంక్షేమ మండలి, జగిత్యాల 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలమ సంక్షేమ మండలి, జగిత్యాల పేద విద్యార్థుల కోసం కష్టపడాలని, విద్య కోసం చేయూత నివ్వాలని కోరారు. అదేవిధంగా జగిత్యాల జిల్లాలో గెలుపొందిన సర్పంచ్ ఉపసర్పంచ్ లను సన్మానించారు. ఇటీవల మరణించిన శ్రీ సరస్వతి విద్యా సంస్థల అధినేత శ్రీ కాసుగంటి సుధాకర్ రావు కి వెలమ సంక్షేమ మండలి, జగిత్యాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆయిల్నేని సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాలరావు మరియు కోశాధికారి కృష్ణారావు ఉపాధ్యక్షులు దివాకర్ రావు ,కమలాకర్ రావు సంగటిత కార్యదర్శులు రవీందర్రావు ,ప్రశాంత రావు మరియు కార్యవర్గ సభ్యులు .సురేందర్రావు అజయ్ రావు అనిల్ రావు ,రాంప్రసాద్ ,ప్రవీణ్ రావు ,సురేందర్ రావు,మహిళా కార్యవర్గ సభ్యులు హరిప్రియ , శ్రీలత సలహా మండలి సభ్యులు పురుషోత్తం రావు రామచందర్రావు పాల్గొన్నారు

## సన్న రకం వడ్ల బోనస్ సొమ్ము రైతుల ఖాతాలలో జమ

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఈ ఏడాది అదనంగా 58,697.459 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు
- 333 కొనుగోలు కేంద్రాల ద్వారా 834 కోట్లతో,3,49,118.400 క్వింటాళ్ళ ధాన్యము కొనుగోలు పూర్తి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) డిసెంబర్ 30 :** పెద్దపల్లి జిల్లాలో సన్న రకం వడ్ల కు బోనస్ కింద ఇప్పటి వరకు 96 కోట్ల 85 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంవత్సరం ఖరీఫ్ - 2025-26 వరిధాన్యం కొనుగోళ్లలో బాగంగా పెద్దపల్లి జిల్లాలో 333 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, డిసెంబర్ 29.12.2025 నాటికి 272 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళు పూర్తి కావడం జరిగిందని తెలిపారు. మిగిలిన 43 కేంద్రాలలో ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తి కావడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ,ఇందులో బాగంగా, జిల్లాలో ఇప్పటివరకు 333 కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ ఆదేశాల క్రమము కనీస మద్దతు ధర చెల్లించి, రూపాయలు 834 కోట్లతో, 3,49,118.400 క్వింటాళ్ళ దాన్యము కొనుగోలు చేయడం జరిగింది అన్నారు. ఖరీఫ్-2024-25 లో బాగంగా ఈ తేది నాటికి జిల్లాలో 2,90,420.941 క్వింటాళ్ళ దాన్యమును కొనుగోలు చేయగా, ఈ ఏడాది అదనంగా 58,697.459 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేయడమైనది. ఈ కొనుగోలు చేసిన ధాన్యమును, కొనుగోలు

2లో

## ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌కు కృతజ్ఞతలు



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 30 :** విశ్వబ్రహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను సోమవారం అసెంబ్లీలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం హర్షణీయమని జిల్లా విశ్వబ్రహ్మణ సంఘ నాయకులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసి సమావేశంలో విశ్వబ్రహ్మణుల సమస్యలను అసెంబ్లీ ప్రస్తావించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్కు కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మాణాన్ని ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రహ్మణ సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## కోటిలింగాల పుష్యమాస జాతరపై....


**మొదటి పేజీ తరువాయి...**గోదావరి నది ఎల్లంపల్లి రిజర్వాయర్‌గా మారడంతో గోదా వరి లో స్నానాలు ఆచరించడానికి పుష్కరగాట్ల సౌకర్యం ఉంది,ముఖ్యంగా ఆలయ పరిసరాల్లో విశాలమైన స్థలం ఉంది.కాని ఈ పుష్యమాస జాతర నిర్వాహణకు ప్రచారం కల్పించకుండ, ఏర్పాట్లు చేయకుండా తమకేమి పట్టనట్లు ఆలయ నిర్వాహకులు వ్యవహారిం చడంవిచారకరం. ఇప్పటికైనా పవిత్ర గోదావరి,ప్రాచీన పుణ్యక్షే త్రం శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి ఆలయం లో ప్రతియేటా అనాదిగా కొనసాగుతూ వస్తున్నజాతర ఉత్సవాలు, ప్రతి నిత్యం నిర్వహించే ప్రత్యేక పూజలపట్ల భక్తులకు విస్తృతప్రచారం కల్పించి,పుష్య మాస జాతరను పునరుద్దరించి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని భక్తులు కోరుతున్నారు.

## సన్న రకం వడ్ల బోనస్ సొమ్ము ....

**మొదటి పేజీ తరువాయి...**కేంద్రాల నుండి ఎప్పటికప్పుడు రైస్ మిల్లర్లకు తరలించడం జరిగిందని తెలిపారు.నేటి వరకు ప్రభుత్వం ద్వారా, జిల్లాలో కనీస మద్దతు ధర రూపాయలు 822 కోట్ల నిధులను, సన్నరకము ధాన్యము కొనుగోళ్ల బోనస్ విషయమై ప్రభుత్వం ద్వారా 96 కోట్ల 85 లక్షల నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు.సి.ఎం.ఆర్ డెలివరి లో బాగంగా, ప్రభుత్వ నిబంధనల క్రమము ఖరీఫ్ - 2024-25 సీజన్ కి సంబంధించి 100% పూర్తి చేయడం జరిగింది, రబీ 2024-25 సంబంధించి నేటి వరకు 79% ప్రస్తుత ఖరీఫ్ - 2025-26 సీజన్ కి సంబంధించి కూడా సి.ఎం.ఆర్ డెలివరి ప్రారంబించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా జంజర్ల శంకర్







**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) డిసెంబర్ 30 :** మంథని డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా జంజర్ల శంకర్ ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు.మంగళవారం మంథని డివిజన్ ఎలాక్ట్రానిక్ మీడియా 12 మంది సభ్యుల తో నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షులుగా జంజర్ల శంకర్, ఉపాధ్యాక్షులు గా యండి ఖాన్, ప్రధాన కార్యదర్శిగా మాచిడికిరణ్ గౌడ్, కార్యదర్శిగా బండ లక్ష్మీ నారాయణ, కోశాధికారిగా మాచిడి రాజేంద్ర ప్రసాద్ గౌడ్,సంయుక్త కార్యదర్శిగా మూగ శ్రీకాంత్ తో పాటు కార్యవర్గ సభ్యులుగా యం. శివ ప్రసాద్,చిట్లిమెల్ల. సంతోష్,రావికంటి. సతీష్ కూమార్ ఎన్నికయ్యారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షులుగా మేడగోని గోపాల్ గౌడ్,గౌరవ సలహాదారలుగా పినగాని శ్రావణ్ కుమార్, మేడగోని సత్యనారాయణ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు జర్నలిస్ట్ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. మంథని డివిజన్‌లో మీడియా ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం హామీ ఇచ్చారు.

# అమ్మా... నాన్నా... లేని లోకం

**-కల్లెడలో కన్నీళ్లతో మిగిలిన ముగ్గురు చిన్నారులు**
**-తల్లితండ్రులను కోల్పోయి అనాధలైన కంటిపాపలుశొ మానవత్వాన్ని ప్రశ్నిస్తున్న మౌన రోదన**



**(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)**

విధి ఎంత క్రూరమో మరోసారి నిరూపించిన హృదయ విదారక ఘటన ఇది.కంటికి రెప్పలా కాపాడాల్సిన తల్లిదంద్రులే ఒక్కొక్కరుగా దూరమ వుతుంటే ఆ బాధను భరించే వయసే లేని ముగ్గురు చిన్నారులు నేడు అనాథలయ్యారు. జగిత్యాల జిల్లా రూరల్ మండలం కల్లెడ గ్రామంలో సోమవారం చోటుచేసుకున్న ఈ విషాద ఘటన, చూసిన ప్రతి ఒక్కరి గుండెల్లో చెరిగిపోని ముద్ర వేసింది.మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం తలమాల గ్రామానికి చెందిన జ్యోతి పదిహేనేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గోపాల్‌ను ప్రేమించి వివాహం చేసుకుని కల్లెడకు వచ్చింది. చిన్న గుడిసెనే ఆశ్రయంగా చేసుకుని, కష్టమైనా సరే పిల్లలతో కలిసి జీవితం గడిపింది. అంజలి (13),చిన్ని (6),మురళి (5) వీరే ఆమె జీవితం, ఆమె ఆశలు.కానీ ఏడాదిన్నర క్రితం అనారోగ్యంతో భర్త గోపాల్ మృతి చెందడంతో కుటుంబానికి ఆధారం ఒక్కసారిగా కోల్పోయింది. భర్తను కోల్పోయిన బాధను గుండెల్లో దాచుకుని, ముగ్గురు పిల్లల భవిష్యత్తే లక్ష్యంగా జీవనం సాగించిన జ్యోతి చివరకు తానూ విధి బారిన పడింది.అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం కన్ను మూసింది.తల్లి మృతదేహం పక్కన కూర్చుని “అమ్మా లేవమ్మా ” అంటూ ఆ ముగ్గురు చిన్నారులు పెట్టిన రోదన అక్కడున్న ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది.తల్లీ తండ్రుల్లేని ఆ పిల్లల చూపుల్లో భయం అనాథత్వం అనిశ్చిత భవిష్యత్తు స్పష్టంగా కనిపించింది. అంత్యక్రియలకు కూడా ఆర్థిక స్తోమత లేకపోవడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది,స్థానికులు చొరవ తీసుకున్నారు . జ్యోతి తల్లి సోంబాయి, తండ్రి భీమ్‌లను ఆటోలో తీసుకొచ్చి, మాజీ సర్పంచ్ అంకతి గంగాధర్, కారోబార్ సురేందర్ సహకారంతో గ్రామ పంచా యతీ ట్రాక్టర్ ద్వారా అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామమంతా నిశ్శబ్దంగా ఆ తల్లికి చివరి వీడ్కోలు పలికింది.కానీ అంత్యక్రియలతో సమస్య ముగియలేదు. ఇప్పుడు అసలైన ప్రశ్న మొదలైంది.ఈ ముగ్గురు చిన్నారుల భవిష్యత్తు ఎవరి భాధ్యత?వారి చదువు? జీవితం? భద్రత?నేడు వారికి అవసరం సానుభూతి కాదు నిజమైన సహాయం.ప్రభుత్వం తక్షణమే స్పందించాలి.బాలల సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలు ముందుకు వచ్చి పునరావాసం కల్పించాలి.విద్యకు ఆటంకం కలగకుండా ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించాలి.కనీస జీవన భద్రతకు ఆర్థిక సహాయం అందించాలి.అలాగే దాతలు, స్వచ్ఛంద సంస్థలు, మనసున్న మనుషులు ముందుకు రావాల్సిన సమయం ఇదే.ఒక చిన్న చేయి ఒక చిన్న సహాయం ముగ్గురు జీవితాలకు వెలుగు నింపగలదు.ఇది కేవలం ఒక కుటుంబ దుఃఖకథ కాదు సమాజం మనిషిగా నిలబడుతుందా? లేదా? అనే పరీక్ష. ఈరోజు మనం స్పందించకపోతే రేపు ఈ పిల్లల భవిష్యత్తు చీకట్లో కలిసిపోవచ్చు.ఇప్పుడే స్పందిద్దాం మానవత్వాన్ని నిలబెట్టుకుందాం ఈ చిన్నారులకు జీవితాన్ని తిరిగి అందిద్దాం.ఈ చిన్నారుల కోసం ఒక చేయి ముందుకు చాపండి మూడు జీవితాలు మీ కోసం ఎదురు చూస్తున్నాయి.

### టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి

## శుభాకాంక్షలు తెలిపిన జేఏసీ రాష్ట్ర నాయకులు



**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్, 30 :**

ఏనుగు సత్యనారాయణ జిల్లా ఎక్సైజ్ అధికారిగా, టి జి ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మరియు జేఏసీ రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ పనిచేసి ఈ నెల తో ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా ఈరోజు జగిత్యాల పట్టణ కేంద్రం లో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ గారు మరియు రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు ప్రసంగిస్తూ ఏనుగు సత్యనారాయణ ఎక్సైజ్ శాఖ అధికారిగా ఉద్యోగ బాధ్యతలు మరియు టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంఘానికి చేసిన సేవలను కొనియాడుతూ వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ కరీంనగర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్, టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్, సహధ్యక్షులు ఉపెందర్ రెడ్డి, కోశాధికారి సహదేవ్ మరియు జగిత్యాల జిల్లా జేఏసీ చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, జేఏసీ కన్వీనర్ కందుకూరు రవిబాబు, టిఎన్జీఓ జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, టీజీవో జిల్లా కార్యదర్శి మామిడి రమేష్, టీజీవో కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాళీ చరణ్, అరవింద్ రెడ్డి, ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండి వకీల్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, ఎక్సైజ్ శాఖ అధికారులు, జిల్లా నాయకులు మహమూద్, సాహెద్ బాబు, గణేష్, అరిగెల అశోక్, రాజేందర్రెడ్డి, విజేందర్, రవిచంద్ర, రవీందర్, రాజేందర్, రాములు, రాజేశం, సుగుణాకర్, మధుకర్, సునీత్, శ్రీనివాస్, రాజేశం, హకీమ్, మల్లయ్య, జనార్దన్, మహేష్, కిరణ్, శైలజ, శ్రావణి, విజయలక్ష్మి, నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షురాలు అరుణ, నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

### బీ కేర్ ఫుల్.. న్యూ ఇయర్ వేడుకల వేళ..

## హుజురాబాద్‌లో పోలీసుల వార్నింగ్



**చురకలు ప్రతినిధి హుజురాబాద్, డిసెంబర్ 30 :** 2026 కొత్త సంవత్సరం వేడుకలు నేడు (బుధవారం) ప్రశాంతంగా, శాంతియుతంగా జరుపుకోవాలని హుజురాబాద్ సి ఐ కరుణాకర్ కోరారు. మంగళవారం అయన విలేకరులతో మాట్లాడుతూ.. కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా యూత్ మద్యం సేవించి బైక్ రైడింగ్లు, ప్రమాదకమైన ఫీట్స్ చేయొద్దని సూచించారు. ముఖ్య కూడళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేస్తామని వెల్లడించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించని రీతిలో వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే.. కఠిన చర్యలు తీసుకుంటామని సి ఐ హెచ్చరించారు. డీజేల నిర్వహణకు అనుమతి లేదని, బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే.. పోలీసు శాఖ నుండి అనుమతి తీసుకోవాలని కోరారు. మహిళలు, యువతులు న్యూ ఇయర్ వేడుకల వేళ జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రశాంతంగా వేడుకల నిర్వహణకు ప్రజలు సహకరించాలని సి ఐ కరుణాకర్ కోరారు. హుజురాబాద్ పట్టణ, మండల ప్రజలకు అయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**-ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనాలు**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, డిసెంబర్ 30 :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్‌లో ఉన్న శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఆలయనిర్వాహకులు వేడి బాదం పాలు సీరా ప్రసాదంను పంపిణీ చేశారు అనంతరం ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా భక్తుల సౌకర్యార్థం ఉత్తర ద్వారం ద్వారా దర్శనాలు చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు భక్తులకు ప్రత్యేకంగా బాదం పాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్తో పాటు ఎలిశెట్టి భూమారెడ్డి ముత్యాల గంగాధర్ పుప్పాలప్రభాకర్ వెంకటేశ్వరరావు వెంకట్రాములు మహేష్ రమేష్ సతీష్ చందు చిలుక గంగాధర్ పాల్గొన్నారు అలాగే ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీపిరంబదూరి శ్రీనివాసాచారి మరిపల్లి రంగాచార్యులు తో పాటు భక్తులు మహిళలు చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతా

**-రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్**



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 30 :** తెలంగాణలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా పాటుపడుతానని తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను జగిత్యాల జిల్లా తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణతో కలిసి తెలంగాణ జేఏసీ చైర్మన్ జగదీశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ ముఖ్యంగా నాల్గవ తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్నా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి, అందరి సహకారంతో పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి టీజీవో అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు, జగిత్యాల జిల్లా జేఏసీ చైర్మన్ టీఎన్జీవోస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నారాయణ, సతీష్ కుమార్, శ్రీను, సృజన, రాజేశం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

**-స్వామి వారి పల్లకి సేవ ,ఆలయాలలో ప్రదక్షిణలు**
**-ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్న భక్తులు**





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం డిసెంబర్ (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, యామపుర్, పకిర్ కోండా పుర్, వేములకుర్తి, ఎర్దండి, కోమటీకోండాపుర్, వర్షకోండ, ఇబ్రహీంపట్నం, డబ్బ గ్రామాలలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి, వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా గ్రామలలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, గోపాలకృష్ణ స్వామి తదితర ఆల యాలలో ఆలయకమిటీలు స్వామి వారి ఉత్తరద్వారం దర్శనానికి ఏర్పాట్లు చేశారు. మహిళలు భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు. అలయంలో స్వామి వారి పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా 15 వ పార్షం చెప్పి అర్చకులు నక్షత్ర హరతి, పంచ హరతి, కర్పూర హరతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వరప్రసాద్, సర్పంచ్ లు తరి రామనుజం, కనుక నాగేష్, బస శ్రావణ్, బండి రాజేష్,బద్దం గోఫి, కల్లెడ గంగాధర్,పోనుగంటి వెంకటి,ఉపసర్పంచ్ లు బర్మ మల్లయ్య ఆలయకమిటి సభ్యులు, ప్రజాప్రతినిధులు,పలు పార్టీల నాయకులు ,అదికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే




**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 30 :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం సంగెం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన చీటి స్వరూప వెంకట్ రావు మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చీటి స్వరూప వెంకట్రావును ఎమ్మెల్యే డా.సంజయ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**చురకలు ప్రతినిధి కోరుట్ల డిసెంబర్ 30 :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరంకు గాను ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జగిత్యాల జిల్లా సమన్వయాధికారి బండి బాబు తెలిపారు ఈ ప్రవేశాలు 5వ తరగతి అలాగే 6వ నుంచి 9వ తరగతుల వరకు ఉన్న ఖాళీ సీట్లకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో ప్రవేశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు దరఖాస్తు విధానం...ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి దరఖాస్తు చివరి తేదీ. జనవరి 21, 2026 అవసరమైన ధ్రువపత్రాలు ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డు బోనఫైడ్ సర్టిఫికెట్,విద్యార్థి ఫోటో విద్యార్థి సంతకం.ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22, 2026 అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సమన్వయాధికారి కోరారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**చురకలు విలేకరి, మల్లాపూర్, డిసెంబర్ 30 :** మండలంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలతో పాటు వాల్గొండ శ్రీరామలింగేశ్వరస్వామి త్రికుటాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శివలింగంపై సూర్యకిరణాలు పడడంతో దీన్ని చూసేందుకు భక్తులు ఉదయం నుంచే తరలివచ్చి ఉత్తర ద్వార దర్శనంగా ద్వారా స్వామివారిని దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు.

## వారసంత ప్రారంభం



**చురకలు విలేకరి, మల్లాపూర్, డిసెంబర్ 30 :** మండలంలోని సాతారం గ్రామంలో వారసంతను సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్, ఉపసర్పంచ్ భేటి జగన్ రెడ్డి, వీడీసీ సభ్యులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు వారసంతలో కూరగాయలతో పాటు ఇతర వ్యాపారం చేసుకునేవారి తగిన మౌళిక వసతులు కల్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, వీడీసీ సభ్యులు ఉన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి,జగిత్యాల, డిసెంబర్ 30 :** జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో మంగళవారం వెలమ సంక్షేమ మండలి జగిత్యాల ఆధ్వర్యంలో ప్రచురించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉపసర్పంచులను సన్మానించారు. అనంతరం ప్రముఖ విద్యావేత్త కాసుగంటి సుధాకర్ రావు మృతి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అయిల్నేని సాగర్రావు, మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రావు,ముప్పాళ్ల రాంచంద్రరావు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్రావు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి

**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి,జగిత్యాల, డిసెంబర్30 :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యేఎమ్మెల్యే పేర్కొన్నారు .గత ఆదివారం టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో విజయం సాధించిన క్లబ్ కార్యవర్గ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కమిటీకి శుభాకాంక్షలు తెలిపి, శాలువా తో సత్కరించి మాట్లాడారు. జర్నలిస్టుల ప్రధాన సమస్య అయినా ఇళ్ల స్థల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గాజుల మహేష్. కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబేర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ను సన్మానించిన ఉద్యమకారులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 30 :** తెలంగాణ ఉద్యమ కారుడు గుడిసె గట్టయ్య కన్నాల సర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టి యుఎఫ్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టియుఎఫ్) నాయకులు మాట్లాడుతూ ఉద్యమకారుడు సర్పంచిగా ఎన్నికవ్వడం చాలా సంతోషం అన్నారు అంతేకాకుండా కన్నాల గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్స్‌ను ప్రభుత్వం నెరవేర్చేలా ఐటీ అండ్ ఇండస్ట్రీస్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.ఈ సందర్భంగా గుడిసె గట్టయ్య మాట్లాడుతూ ఉద్యమకారులందరూ నన్ను సన్మానించడం చాలా సంతోషం గా ఉందని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఉద్యమకారులందరి తరపున నాకు దక్కిన గౌరవం గా భావిస్తున్నానని పేర్కొన్నారు.ప్రభుత్వం నుండి ఉద్యమ కారులకు రావాల్సిన ఉద్యమ ఫలాలను వచ్చే విధంగా ఉద్యమకారులందరినీ మంత్రి దగ్గరకు తీసుకువెళ్లి నెరవేర్చే విధంగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయకుమార్,నియోజకవర్గ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి,తెలంగాణ ఉద్యమ విద్యార్థి జేఏసీ నాయకుడు బెజ్జంకి. డిగంబర్ ,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపన్న, వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య ,ఉద్యమ కారుడు తాటి బుచ్చయ్య గౌడ్ మంథని విద్యార్థి యువత అధ్యక్షులు కొండేల మారుతి బిజెపి నాయకుడు నార మల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో సిఎం రేవంత్‌ను కలిసిన కాంగ్రెస్ నేత దొంత రమేష్



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 30 :** హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత దొంత రమేష్ వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చిన సి ఎం అనుముల రేవంత్ రెడ్డిని అక్కడే మర్యాదపూర్వకంగా కలిశారు. దొంత రమేష్ గత ప్రభుత్వ హయాంలో టిటిడి లైసన్ ఆఫీసర్ గా పనిచేసారు. తిరుమలలో అధికారులతో, సిబ్బందితో రమేష్ కు మంచి సంబంధాలున్నాయి. అప్పటి కేంద్ర మంత్రి దివంగత గడ్డం వెంకటస్వామి, ప్రస్తుత మంత్రులు గడ్డం వివేక్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీ ముఖ్య అనుచరునిగా రమేష్ ఉన్నారు. రమేష్ కు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో, రాష్ట్ర, జాతీయ నేతలతో సన్నిహిత సంబంధాలున్నాయి. హుజురాబాద్ నియోజకవర్గంలో గత ముప్పైఏళ్లుగా దొంత క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా తిరుమల అతిథి గృహంలో కొద్ది సేపు సి ఎం రేవంత్, దొంత రమేష్ ముచ్చటించుకున్నట్లు తెలిసింది. స్థానిక పరిస్థితులపై ఆరాతీసినట్లు సమాచారం. హుజురాబాద్ నియోజకవర్గంలో వొడితల ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సి ఎం రేవంత్ చెప్పినట్లు తెలుస్తోంది. హుజురాబాద్ లో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇవ్వాలని రమేష్ సి ఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. ఏదిఏమైనా దొంత రమేష్ సి ఎం రేవంత్ రెడ్డిని కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయింది.

# హుజురాబాద్‌లో వైకుంఠ ఏకాదశి సందడి

**-భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 30 :** హుజురాబాద్ లో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పలు చోట్ల ఉత్తర ద్వార దర్శనాలు జరిగాయి.పట్టణంలోని రామాలయంలో, సింగాపురంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో,కేసి క్యాంపులో వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా వేలాది మంది భక్తులు స్వామివార్లను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. దేవతా మూర్తులకు ప్రత్యేక అలంకరణలు చేసారు.అలాగే ఆంజనేయ స్వామి, అయ్యప్పస్వామి,కన్యకా పరమేశ్వరి, సాయిబాబా,మండలంలో ఆయా గ్రామాల్లోని ఇతర ఆలయాల్లోనూ.. భక్తుల సందడి కనిపంచింది.వేకువ జామునుండే భక్తులు ఆలయంలో పూజలు చేసారు.శంకరపట్నం మండలం కొట్టగట్టులోని శ్రీ మత్స్య గిరింద్ర స్వామి వారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు.తుమ్మనపల్లి పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలోనూ భక్తుల సందడి కనిపించింది.

## ఆర్థికసాయం అందజేత



**చురకలు విలేకరి, గొల్లపల్లి, డిసెంబర్ 30 :** రాఘవపట్నం గ్రామానికి చెందిన చాతల్ల సోషన్న ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేనందున గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, యువకులు, ప్రజలు తమ వంతుగా రూ.19,500లను మంగళవారం కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కాసారపు భవాని అరవింద్ గౌడ్, కొలకాని జలంధర్, ఉపసర్పంచ్ సిరవేణి రవి, మాజీ సర్పంచ్లు రాగం శంకరయ్య, బుర్ర తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వోడ్నాల అంజయ్య. కాళ్ళ రమేష్, మారీతులాపురం రాయమల్లు, చాతల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి



**చురకలు విలేకరి,గొల్లపల్లి,డిసెంబర్ 30 :** గొల్లపల్లి మండల కేంద్రంలోని దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని, ప్రజా రవాణ సౌకర్యానికి ఇబ్బందులు కలగకుండా చూడాలని గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీస్ రెడ్డి, ఉప సర్పంచ్ గురిజల బుచ్చిరెడ్డిలు ఆర్ అండ్ బి నీఈని కోరారు. మంగళవారం నుండల కేంద్రంలోని జగిత్యాల-ధర్మారం రోడ్డులోని ప్రభుత్వ ఆస్పత్రి వద్ద, అంబేద్కర్ కూడలి వద్ద, వెనుగుమట్ల రోడ్డు వద్ద, నల్లగుట్ట వద్ద రోడ్డు దెబ్బతిన్నదని, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి

**-వేడుకల్లో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల డిసెంబర్ 30 :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం కోరుట్ల పట్టణంలోని పలు దేవాలయాల్లో మాజీ ఎమ్మెల్యే జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు ఆరాధనలు నిర్వహించి ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు ఆలయ నిర్వాహకులు వారికి స్వాగతం పలికారు

# కన్నుల పండుగగా ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వారం దర్శనం

**-శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాలలో భక్తులకు ఉత్తర ద్వారా దర్శనాలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 30 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాలలో (వైష్ణవాలయాలలో) ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం భక్త కోటికి ఉత్తర ద్వారా దర్శనాలనులయ కమిటీ వారు మంగళవారం ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కల్పించారు,మంగళవారం ముఖ్యంగా వైష్ణవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి,ఉత్తరద్వార మార్గంలో స్వామిని దర్శించుకోడానికి భక్తులు ఎంతో ఆరాటపడ్డారు,ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పేటలో ఆలయ ప్రధాన అర్చకులు బిట్కూరి నవీన్ చార్యులు, నారాయణపూర్‌లో వేణుగోపాల చార్యులు,గొల్లపల్లిలో శ్రీనివాసశర్మ , బొప్పాపూర్లో కేశవస్వామి,మూడు గుళ్ళకాడ కృష్ణామాచార్యులు, ఎల్లారెడ్డిపేటలో బ్రహ్మశ్రీ రాచర్ల దయానంద్ శర్మ,రాచర్ల హనమండ్ల శర్మ భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు,భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ వారు ఏర్పాట్లు చేశారు.ఎల్లారెడ్డి పేట సత్సంగ సధనంలో శ్రీశ్రీశ్రీ సరస్వతి గోవిందరాజులచారి ట్రబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ లక్ష్మారెడ్డి భక్తులకు ప్రవచనాలు వినిపించారు,ధనుర్మాసంలో వచ్చే పరమ పవిత్రమైన రోజు ఈ ఏకాదశి.ముక్కోటి ఏకాదశిని వైకుంఠ ఏకాదశి,పుత్రదా ఏకాదశి అని కూడా అంటారన్నారు.ఏడాదిలో ఇరవైనాలుగు ఏకాదశులు వస్తాయి.ప్రతి ఏకాదశీ పవిత్రమైనదే. అందులో మరీ విశేషంగా పరిగణించే ఏకాదశులు నాలుగు.ఆ విశేష ఏకాదశులలో ఒకటిగా పరిగణించేదే ఈ వైకుంఠ ఏకాదశి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే ముక్కోటి ఏకాదశి అంటారు.కృతయుగంలో “ముర” అనే రాక్షసుడు దేవతులను, సాధువులను క్రూరంగా హింసించేవాడు.ముర అక్రమాలను భరించలేక దేవతలు నారాయణ స్వామి వద్ద మొరపెట్టు కున్నారు. భగవంతుడు మురాసురుడి మీదికి దండెత్తి, అతడిని వధించాడు. ముర వెళ్లి సాగర గర్భంలోకి వెళ్లి దాక్కుంటే,అతన్ని బైటికి రప్పించేందుకు ఉపాయం పన్ని గోవిందుడు గుహలోకి వెళ్లి నిద్రపోతున్నట్లు నటిస్తూ పడుకు న్నాడు.అదే అదనుకున్న మురాసురుడు గుహలోకి వచ్చి, విష్ణువును వధించేందుకు కత్తి ఎత్తగానే, ఆ సమయంలో శ్రీమహావిష్ణువు నుంచి ఒక శక్తి ఉద్భవించి మురాసురుణ్ణి సంహరించింది.ఈ విధంగా దేవతలను సంరక్షించిన ఆ శక్తికే “ఏకాదశి” అని నామకరణం చేశారు.వైష్ణవ ఆళ్వారుల లో ప్రసిద్ధి చెందిన శ్రీనమ్మాళ్వారు కూడా ముక్కోటి ఏకాదశినాడే పరమ పదించడం ఒక విశేషంగా చెప్పు కుంటారు.వైష్ణవ ఆళ్వారుల్లో శ్రీనమ్మాళ్వారులు ఈ రోజున పరమపదించడం వల్ల శ్రీ వైష్ణవులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఏకాదశీ వ్రతమాచరిస్తారు.ప్రసిద్ధ వైష్ణవ దేవాల యాలతో సహా శ్రీ తిరుమల వేంకటేశ్వ రుని ఆలయంలోను ప్రాత:కాలం నుంచీ ప్రత్యేక ఉత్తర ద్వార దర్శనం కలుగు తుంది.దీనికి వైకుంఠ ద్వారమని ప్రతీతి.సూర్యుడు ఉత్తరాయణ పుణ్యకాల ప్రవేశానికి ఉత్తర ద్వారం శుభ సంకేతం.దక్షిణా యనంలో మరణించిన పుణ్యాత్ము లందరూ వైకుంఠ ద్వారం తెరిచినప్పుడు దాని గుండా స్వర్గంలోని ప్రవేశిస్తారని పురాణాలు చెబుతున్నాయి .ముక్కోటి ఏకాదశినాడు తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో భక్తులు ఉత్తర ద్వార భగవత దర్శనార్థం వేచి ఉంటారు. ఈ రోజున వైకుంఠం వాకిళ్లు తెరుచుకునే పర్వదినం.ముక్కోటి ఏకాదశినాడు సాక్షాత్తూ ఆ శ్రీమహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు.అందువల్లనే ముక్కోటి ఏకాదశి అని దీనికి పేరు. మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన ఈ ఏకాదశి పవిత్రత సంతరించు కున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు.దేవతలు, రాక్షసులు జరిపిన క్షీరసాగర మథనంలో ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండూ పుట్టాయి. కాలకూట విషాన్ని పరమేశ్వరుడు తన గరళాన బంధించింది ఆ రోజే. మహాభారత యుద్ధ సమయంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు భగవద్గీతను ఉపదేశించింది కూడా ముక్కోటి ఏకాదశినాడే అనేది ఒక విశ్వాసం.తిరుమల శ్రీవారి పుష్కరిణిలో ఏడాదికి నాలుగు మార్లు మాత్రమే చక్రస్నానం జరుగుతుంది. ఏడాదిలో ఈ చక్రస్నానాలు జరిగే నాలుగుసార్లూ ముల్లోకాల్లో ఉన్న పుణ్యతీర్థాలు స్వామి పుష్కరిణిలో సూక్ష్మరూపంలో ప్రవేశిస్తాయని విశ్వాసం.అనంతపద్మనాభ వ్రతం రోజున, బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ఏకాదశి మరునాటికి ద్వాదశి తిథి ఉన్నరోజు, రథసప్తమి రోజు, స్వామివారికి చక్రస్నానాలు జరుగుతాయన్నారు అందుకే ప్రత్యేకించి వైష్ణవ ఆలయాల్లో విశేష పూజలు నిర్వహిస్తారనన్నారు.

# మీ భద్రత - ప్రయాణికుల భద్రత మన అందరి బాధ్యత

**-ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 30 :** రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా గోదావరిఖని-Iటౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాల పాటింపు, సురక్షిత ప్రయాణం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అలాగే వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ప్రయాణికుల భద్రతకు ఆటో డ్రైవర్ల సహకారం ఎంతో కీలకమని తెలిపారు.ప్రతి ఆటో డ్రైవర్ బాధ్యతాయుతంగా వాహనం నడిపితే అనేక రోడ్డు ప్రమాదాలను నివారించ వచ్చని పేర్కొన్నారు.ఆటోలో తమ కుటుంబ సభ్యులు,తల్లిదండ్రుల ఫోటోలు ఉంచుకోవాలని సూచిస్తూ, మద్యం సేవించి వాహనం నడిపిన ప్పుడు లేదా తప్పులు చేసినప్పుడు ఆ ఫోటోలను చూసి కుటుంబ భవిష్యత్తును గుర్తు చేసుకుని బాధ్యతగా వ్యవహరి స్తారని అన్నారు.మీరు చేసే చిన్న తప్పు వల్ల కూడా కుటుంబం రోడ్డుపాలయ్యే పరిస్థితి రావచ్చనే అవగాహన కలిగి ఎలాంటి తప్పులు చేయకుండా ఉండాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. కొంతమంది ఆటో డ్రైవర్ల తప్పు ప్రవర్తన వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తోందని, అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే ఆటోకు సంబంధించిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, ప్రతి డ్రైవర్ వద్ద చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని స్పష్టం చేశారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ వర్తించాలంటే తప్పనిసరిగా లైసెన్స్ ఉండాల్సి ఉంటుందని, అందరూ అవసరమైన అన్ని పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

# సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా గెల్లు శ్రీనివాస్ యాదవ్



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 30 :** వీణవంక మండల సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గాన్ని అధ్యక్షుడిగా లస్మక్కపల్లి గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను, ప్రధాన కార్యదర్శిగా హిమ్మత్‌నగర్ గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి, పంచాయతీ వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ శాఖలతో సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించిన అనంతరం సర్పంచ్‌ల ఫోరం కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు.తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండ లంలోని సర్పంచ్‌లందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత సిలిండర్‌లు పంపిణీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 30 :** ఎల్లారెడ్డి పేట మండలం పదిర గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద మహిళలకు ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రేపక రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారు ప్రవేశపెట్టిన ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో దాదాపు 20మంది లబ్ధిదారులకు ఉచిత సిలిండర్లు గ్యాస్ స్టవ్ ఇతర సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది మహిళల ఆరోగ్యం భద్రత ఆర్థిక అభివృద్ధి చేయూత బిజెపి లక్ష్యం ఇట్టి అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి సీనియర్ నాయకులు సల్ల సత్యం రెడ్డి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బోనాల సాయి నాయకులు ఎల్సాని పర్శరాంరెడ్డి నర్సింలు చెరుకు బాలయ్య కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బిజెపి నేత ఆర్థిక సహాయం



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 30 :** వీణవంక మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేదస్తుడైన మిడిదొడ్డి రాజయ్య వారం రోజుల క్రితం ఆ నారోగ్యం తో మృతిచెందాడు.మృతుని కుటుంబ సభ్యుల ద్వారా సమాచారమందుకొన్న అదే గ్రామానికి చెందిన మండల బిజెపి నేత ఉడుత కుమార్ మంగళ వారం మృతుని ఇంటికెళ్ళి మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు.

**బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోనెల కాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. మంగళవారము మృతురాలికి నివాళులర్పించి తన కుటుంబానికి నూతన పాలకవర్గ ఆధ్వర్యంలో 5,016 రూ..ఆర్థిక సాయం అందజేశారు.సర్పంచ్ కొలిపాక రజిత,ఉప సర్పంచ్ శ్రీనివాస్,వార్డ్ సభ్యులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 30 :** పేద ప్రజలు అనారోగ్యానికి గురి అయితే ఆపద సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని వీణవంక మండలం గంగారం గ్రామ కాంగ్రెస్ ఇంచార్జ్ అంబటి సురేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం గ్రామంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.గూడెపు కోమల్ రెడ్డి, నల్ల ఈశ్వర్ రెడ్డి, అంబటి పుల్లెందర్ రెడ్డి గారు, కాసం రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పుల్లూరి కుమార్ కురుమ యాధవ సంఘం నాయకుడు మెర్గవేన రాజయ్య లు ఉన్నారు.

# శ్రీ ఆదివరాస స్వామి క్షేత్రంలో భక్తుల తాకిడి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 30 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తుల తాకిడే తీవ్రంగా ఉంది. ఉదయం నుండే భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ ఏడాది చివర మంగళవారం పుష్య మాసంలో వచ్చిన ముక్కోటి ఏకాదశి ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివారహ దేవాలయంలో ఉదయం నాలుగు గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామివారు భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిచ్చారు. ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. విశేష సంఖ్యలో భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుని పునీతులయ్యారు. ఈ వేడుకల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈవో కాంతారెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు కలకుంట్ల వరప్రసాద్, రామానుజ తదితరులు భక్తులకు పూజలు నిర్వహించి అర్చన చేయించారు. ఈ



వేడుకల్లో ఆర్ జి శ్రీ జి ఎం సుధాకర్ రావు దంపతులు మరియు ఆర్జీవన్ అర్జీ టు జిఎంల సతీమణులు అనిత తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎన్పీడీసీఎల్ మంథని డి ఈ ప్రభాకర్ ఏడి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**ముక్కోటి ఏకాదశి ప్రాముఖ్యత:**

ముక్కోటి ఏకాదశి పర్వదినం రోజున శ్రీ విష్ణుమూర్తి ని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుంటే అనంతమైన పుణ్యఫలం దక్కుతుంది. ఉత్తర దిక్కుకు ధనము, సంపద వంటి వాటికి ప్రాముఖ్యత ఉంటుంది. అన్నింటికంటే మించి ఈ విశాల విశ్వమంతా కూడా తన చుట్టూ తానూ తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరుగుతుంది అనుకుంటే ఈ విశ్వంలో ఉండే అంతర్భాగము ఆక్సిల్ అంటారు. ఉత్తర దిగ్భాగ మార్గాన్ని అనుసరించి ఇంక రెండు మూడు రోజులలో సూర్యనారాయణ మూర్తి ఉత్తర దిగ్భాగంలో ప్రయాణం చేస్తూంటాడు. ఈరోజున మనం ఉత్తర దిగ్భాగంతో ప్రయాణం ప్రారంభం చేసినట్లయితే తప్పకుండా కైవల్యం లభిస్తుంది. ఈ భూమితో ఉండే ఆకర్షణ సంబంధిత సంబంధాలన్నీ కూడా తొలగిపోయి ఆ శ్రీమన్నారాయణ మూర్తిని చేరుకుంటాము. భవ బంధనాలన్నీ కూడా తొలగిపోతాయి. వైకుంఠ ఏకాదశి కథ, ముప్పది మూడు కోట్ల దేవతలతో ఆ స్వామి ఈనాడు మనకు దర్శనమిస్తాడు. మూడు కోట్లతో రంగధాముని దర్శనమిస్తాడు. ఇలా చెప్పి ఆలయాల వైపు మనల్ని మరల్చారు. స్వామి దర్శనం చేసుకోండి అంటూ అనుజ్ఞనిచ్చారు. మన ప్రయత్నం కాకుండా గురువుతో ప్రయత్నం కావాలి. స్వప్రయత్నం ధర్మము. కాబట్టి నారాయణుడే అటువంటి మనలో జ్ఞానమును ప్రేరేపించు వాడు. ఆయన ప్రపన్నుడు. అడిగిన వాళ్ళందరికీ కూడా ఆశ్రయం ఇచ్చే ప్రపన్నుడు. ఎవరిని రక్షించాలా? అని సంసిద్ధుడై ఉంటాడుట. కాబట్టి ఉత్తర ద్వార దిశగా మనం ప్రయాణం చేస్తే తప్పకుండా కోరిన కోరికలు నేరవేరుతాయి. అన్నింటికంటే కోరవలసినది ఏమున్నది? ఈ లోకంతో భవ బంధనాలనుంచి విముక్తి. మోక్షము అంటే "ముచిల్ మోక్షణే" అని అర్థం. బంధనాలనుంచి ముక్తిని పొందడము, విముక్తిని కలిగించు కోవడము అని అర్థం. అందుకే ఉత్తర దిశ ఇంత ప్రాముఖ్యం కలది, ఇంతగా విశేషత ఈ పండుగకు ఉన్నది.

# గంభీరావుపేట సర్పంచ్ విజయం...ఓటుకు దక్కిన గౌరవం

### -సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్‌కు జేఎంఐ గౌరవ సన్మానం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 30 :** ఎన్నికలంటేనే ఓట్లను కొనుక్కోవడం, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఓటర్లను ప్రభావితం చేస్తున్న ప్రస్తుత పరిణామాల నడుమ గంభీరావు పేట ప్రజలు స్వతంత్ర అభ్యర్థి మల్లు గారి పద్మ నర్సా గౌడ్‌ను ఒక్క రూపాయి ఖర్చు చేయనీయకుండా రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ 2484ఇచ్చి ఓటుకు ఉన్న అసలైన గౌరవం విలువను దేశ ప్రజలు గుర్తించే విధంగా ఓటును సద్వినియోగం చేసుకున్న గంభీరావు పేట గ్రామ ప్రజలు ఎన్నికల చరిత్రలో చెరగని ఘన కీర్తిని చాటి చెప్పి ఎన్నికల ఒరవడిలో నూతన అధ్యాయానికి నాందిగా నిలిచారని ఎన్నారై ప్రతి నిధులు ప్రశంసలు కురిపించారు. జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా (జె ఎన్ ఐ)




ప్రతినిధి బృందం నిజాయితీగా ఓటు వేసిన గంభీరావుపేట గ్రామ ప్రజలను కలిసి,,,,,ఇటీవల జరిగిన ఎన్నికలలో ప్రదర్శించిన ప్రజల గొప్పతనాన్ని ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ప్రజల నేర్పును వారు అభినందించారు. డబ్బు లేకుండా ఎన్నికలు అసాధ్యం అనే నిరాషగా ఉన్న మాలాంటి సంస్థలకు గంభీరావుపేట గ్రామ సర్పంచ్ గెలుపుతో మార్పుకు కొత్త ఆశ కలిగించిందని వారు కొనియాడారు. ఏలాంటి ఖర్చు లేకుండా గంభీరావుపేట గ్రామ ప్రజలు మల్లు గారి పద్మను గతంలో ఒకసారి ఎంపీటీసీగా జెడ్పిటిసిగా గెలిపించి ఈసారి ఎన్నికల లో మూడోసారిగా గంభీరావుపేట గ్రామ సర్పంచ్‌గా అత్యధిక మెజార్టీ అందించిన ఈ విజయం దేశ ప్రజా స్వామ్య వ్యవస్థకు గౌరవం తెచ్చిపెట్టింది, ఈ గెలుపును ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కు ఉద్యమంగా మలుచుకొని ఓటర్లను చైతన్య పరుస్తామని జె.ఎం.ఐ ప్రతినిధి బృందం అన్నారు. ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడును ఘనంగా సన్మానించారు, ఇలాంటి గ్రామ ప్రజలు ఉన్న గంభీరావుపేట గ్రామాభివృద్ధికి మా వంతు సహకారం అందిస్తామని జే ఎంఐ ప్రతినిధి బృందం ప్రకటించారు.



# గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సన్మానం చేసిన ముదిరాజ్ సంఘం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 30 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ముదిరాజ్ సంఘం సభ్యులు మంగళవారం పెద్దమ్మ ఆలయ సమీపంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య తో పాటు



ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి వార్డు సభ్యులు అంబటి పద్మ సాయి కృష్ణగౌడ్ జెల్ల రవి జెల్ల రజిత దివ్యభారతి బాలు నర్సింలు సమద్ నవీన్‌లకు సన్మానం చేశారు అనంతరం నర్సయ్య మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం సమావేశ మందిరంతో పాటు ప్రహరీ గోడ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు ముదిరాజ్ సంఘం నాయకులు రాజయ్య బాల్ నర్సయ్య ఎల్లయ్య నర్సయ్య పాల్గొన్నారు.

## టిటియు జిల్లా అధ్యక్షునిగా కుల్ల రాజేందర్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 30 :** తెలంగాణ టీచర్స్ యూనియన్(టిటియు) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా ముత్తారం మండలం పోతారం ప్రాథమిక పాఠశాల పనిచేస్తున్న కుల్ల రాజేందర్ ను నియామకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మునగాల మహిపాల్ రెడ్డి, పొలంపల్లి ఆదర్శన్ రెడ్డి మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా కుల్ల రాజేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని, ప్రభుత్వానికి ఉపాధ్యాయుల గళాన్ని బలంగా వినిపించే విధంగా సంఘాన్ని ముందుకు నడిపిస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం తెలంగాణ టీచర్స్ యూనియన్ కృషి చేస్తుందని ఆయన అన్నారు. అధ్యక్షునిగా తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులు, ఉపాధ్యాయులకు కుల్ల రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 30 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక మండల కేంద్రంలో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో నూతన క్యాలెండర్ ను కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మరియు 8వ వార్డు సభ్యురాలు మెడగొని సత్యమ్మ శ్రీనివాసులు మరియు 11వ వార్డు సభ్యులు ఉపాధ్యాయ బృందం కలిసి నూతన క్యాలెండర్ ను పాఠశాల ఆవరణలో ఆవిష్కరించి విద్యార్థి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ రాబోవు నూతన సంవత్సరంలో విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కొనియాడారు అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి నూతనంగా ఎన్నుకోబడినటువంటి సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ను మరియు ఎనిమిదో వార్డ్ సభ్యురాలు మెడగొని సత్యమ్మ 11వ వార్డు సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మల్యాల మహేష్ పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి భూలక్ష్మి గౌతమి నాగరాణి చామంతి రాణి సంధ్య పాల్గొన్నారు.


## కొండూరు రవీందర్‌రావును అభినందించిన కేసీఆర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 30 :** 20 సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ) చైర్మన్‌గా సేవలందిస్తూ, సహకార రంగాన్ని విశేషంగా అభివృద్ధి చేసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన కొండూరు రవీందర్ రావు ను తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభినందించారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో కేసీఆర్ గారిని కొండూరు రవీందర్ రావు గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సహకార రంగంలో ఆయన అందించిన సుదీర్ఘ సేవలు, అమలు చేసిన సంస్కరణలు, కరీంనగర్ డీసీసీబీని ఆదర్శ సంస్థగా నిలిపిన తీరును కేసీఆర్ గారు కొనియాడారు. నష్టాల్లో ఉన్న సహకార బ్యాంకును లాభాల బాటలో నడిపించి, రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులకు బలమైన ఆర్థిక అండగా నిలిపిన ఘనత కొండూరు రవీందర్ రావు గారికే దక్కుతుందని కేసీఆర్ గారు ప్రశంసించారు. సహకార రంగానికి ఆయన చేసిన సేవలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# జీవో 252లో కొన్ని సవరణలు చేయండి

### -మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం అభ్యర్థన



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 30 :** జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది.మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించింది.ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తమ సంఘం ముఖ్యుల సమావేశం, 252జీవో ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి,జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు,జీవోలో లోటుపాట్లపై చర్చించి,కొన్ని సవరణలు అవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు మంత్రితో తెలిపారు.గతంలో అక్రెడి టేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులం దరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని,ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు,డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా,ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవో లో సవరించాలని ఆయన కోరారు.కేబుల్ టీవీ ఛానెల్స్‌కు సంబంధించి,జీవోలో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు.గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా,సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి,వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు.చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు.ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్‌కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు,వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాల యాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్‌లతో, గ్రేడింగ్‌లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి,ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా,మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవోలో పొందుపర్చాలని కోరారు.వెటరన్,ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవోలో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు.టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ,త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందా మని హామీ ఇచ్చారు.మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు,రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి,వి.యాదగిరి,రాష్ట్ర కోశాధి కారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రాజేష్,ఎం.డి. గౌస్,హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న,మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు,అశోక్ తదితరులు ఉన్నారు.

**టీయూడబ్ల్యూజే సూచనలను పరిశీలిస్తాం**

జీవో 252పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.

## బీసీ సంఘం యువత అధ్యక్షుడుగా రాజకుమార్



**చురకలు ప్రతినిధి,పెద్దపల్లి, డిసెంబర్ 30 :** పెద్దపల్లి జిల్లా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం యువత అధ్యక్షుడు గా తమ్మాడ బోయిన రాజ్ కుమార్‌ను నియమించినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ రాజకుమార్ చాలా కాలంగా బీసీ సమస్యలపై పోరాడుతున్నరాని అందుకే ఆయనకు పెద్దపల్లి జిల్లా యూత్ భాద్యతలు అప్పగించినట్టు రాష్ట్ర అధ్యక్షుడు ప్రకటించారు.అయితే ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా లో బీసీ కులాల బలం పెరిగిందని మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో అధిక స్థానాలు బీసీలు కైవసం చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు.తనకు బీసీ యూత్ లీడర్‌గా బాధ్యతలు ఇచ్చిన నరేందర్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్‌ను సన్మానించిన ఉద్యమకారులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 30 :** తెలంగాణ ఉద్యమకారుడు గుడిసె గట్టయ్య కన్నాల సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టియుఎఫ్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టి యు ఎఫ్) నాయకులు మాట్లాడుతూ ఉద్యమకారుడు సర్పంచిగా ఎన్నికవ్వడం చాలా సంతోషం అన్నారు అంతేకాకుండా కన్నాల గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దాలని తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్స్ ను ప్రభుత్వం నెరవేర్చేలా ఐటీ అండ్ ఇండస్ట్రీస్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.ఈ సందర్భంగా గుడిసె గట్టయ్య మాట్లాడుతూ ఉద్యమకారులందరూ నన్ను సన్మానించడం చాలా సంతోషంగా ఉందని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఉద్యమకారులందరి తరపున నాకు దక్కిన గౌరవం గా భావిస్తున్నానని పేర్కొన్నారు.ప్రభుత్వం నుండి ఉద్యమకారులకు రావాల్సిన ఉద్యమ ఫలాలను వచ్చే విధంగా ఉద్యమకారులందరినీ మంత్రి దగ్గరకు తీసుకువెళ్లి నెరవేర్చే విధంగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయకుమార్ ,నియోజకవర్గ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి , తెలంగాణ ఉద్యమ విద్యార్థి జేఏసీ నాయకుడు బెజ్జంకి.డిగంబర్ ,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపన్న, వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య ,ఉద్యమ కారుడు తాటి బుచ్చయ్య గౌడ్ మంథని విద్యార్థి యువత అధ్యక్షులు కొండేల మారుతి బిజెపి నాయకుడు నార మల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందు పంపిణీ



**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ డిసెంబర్ 30 :** మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, మన్నెం పల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం లో గ్రామ ప్రముఖులు,పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఉపసర్పంచ్ కిషోర్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ మౌనిక, వార్డు సభ్యులు గుంటి రామచంద్రం, పోరండ్ల సబ్‌సెంటర్ అధికారి కమలాకర్, గోదెరా కుమార్, పశువైద్య సిబ్బంది,గొర్రెల కాపర్లు కీలక పాత్ర పోషించారు.ఈ కార్యక్రమం గ్రామంలో పశుసంరక్షణకు మేలు చేసేదిగా మారిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ వార్షిక నేర సమీక్షా సమావేశం

### -పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యం -సిపి గౌస్ ఆలం



**చురకలు క్రైమ్ ప్రతినిధి కరీం నగర్, డిసెంబర్ 30 :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధ్య క్షతన నవంబర్-2025 నెలకు సంబంధించిన సమగ్ర నేర సమీక్షా సమావేశం కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలునందు మంగళవారం నిర్వహించబడింది.ఈ సమావేశంలో అధికారులు అందరూ తమ పరిధిలోని పెండింగ్ కేసుల డైరీలను సమర్పించి, కేసుల పురోగతిని వివరించారు. కమీషనరేట్‌లోని శాంతిభద్రతలు, పెండింగ్ కేసుల దర్యాప్తు, మరియు రాబోయే నూతన సంవత్సర వేడుకల భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.

**సమావేశంలోని ముఖ్య అంశాలు:**

**పెండింగ్ కేసుల సమీక్ష :** 2024 వరకు పెండింగ్‌లో ఉన్న పాత కేసులు మరియు ఈ ఏడాది నమోదైన తీవ్రమైన నేరాల ప్రస్తుత స్థితిగతులను సమీక్షిం చారు.ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు,పోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను, సీపీ ఆదేశించారు.

**సైబర్ నేరాలు , సాంకేతికత:** సైబర్ క్రైమ్ రిపోర్టింగ్, 'సీఐఆర్' , పోర్టల్ వినియోగం మరియు సీసీటీవీ కెమెరాల జియో-ట్యాగింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజల నుండి వచ్చే ఆన్‌లైన్ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సీపీ అధికారులకు సూచించారు.మాదకద్రవ్యాలు , అక్రమ రవాణా: ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద డ్రగ్స్ నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా, మరియు పీడీఎస్ బియ్యం స్మగ్లింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**ట్రాఫిక్ , రోడ్డు భద్రత:** రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

**నూతన సంవత్సర వేడుకలు:** డిసెంబర్ 31న నిర్వహించే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**ప్రజావాణి & ఫిర్యాదుల పరిష్కారం:** కలెక్టర్ ప్రజావాణి మరియు పోలీస్ కమిషనరేట్ ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని తెలిపారు.

ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్,అదనపు డీసీపీలు వెంకటరమణ, భీంరావు,ఏసీపీలు శ్రీనివాస్,మాధవి,విజయకుమార్ , వెంకటస్వామి,సతీష్ కుమార్ సీఐలు మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.



# కార్యదర్శి పైన చర్యకు కలెక్టర్‌కు వినతి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 30 :** రాజాపూర్ పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీకి సంబందించిన ఇంటి పన్ను మరియు ఇతర పన్నులు వసూలు చేసి, వచ్చిన మొత్తాన్ని తన వ్యక్తిగత అవసరాల కొరకు వినియోగించినందుకు అతనిపై తగు చర్యలు తీసుకోగలరని కోరుతూ గ్రామాసర్పంచ్,గ్రామంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి గత కొన్ని రోజులుగా గ్రామంలో విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ ప్రజల నుండి ఇంటి పన్నులు ఇతర పన్నులు వసూలు చేసి,ఆ వచ్చిన మొత్తాన్ని తను ప్రభుత్వ ఖాతాలో జమ చేయకుండా,తన వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్ల వినతిపత్రంలో పేర్కొన్నారు.రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, ఉప సర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్, వార్డు సభ్యులు కాల్వ రజిత-శ్రీనివాస్, వార్డు సభ్యులు కన్నూరి శశికుమార్, పుల్లెల సుమన్ కలెక్టర్ కు మేమోరండం సమర్పించారు. పంచాయతీ కార్యదర్శిని జనరల్ బాడీ మీటింగ్ నందు అడుగగా,సమాధానం దాటవేస్తూ గతంలో వసూలు చేసిన పన్నుల గురించి,మాకు ఎలాంటి సమాధారం ఇవ్వడం లేదని ఆరోపించారు. కానీ గతంలో చేసిన పెండింగ్ బిల్లులు మరియు ఖాతాల గురించి మొత్తం సుమారు 8,00,000/- (అకారాల ఎనమిది లక్షలు) లు అప్పులు ఉన్నట్లు చూపించినాడు అని తెలిపారు.మరియు గతంలో వసూలు చేసిన పన్నుల గురించి మీకు చెప్పం మాపై దుర్భాశలు ఆడినాడాని,. గ్రామ ప్రజల నుండి వసూలు చేసిన పన్నుల మొత్తం గ్రామ అభివృద్ధి కొరకు మరియు ఇతర ప్రభుత్వ పలాల కొరకు మాత్రమే వినియోగించాల్సి ఉండగా, పన్నులను దుర్వనియోగం చేయడం జరిగిందని. దీనివల్ల గ్రామపంచాయతీకి తీవ్రంగా ఆర్థికంగా నష్టం జరిగింది అని ఆరోపించారు.రాజాపూర్ పంచాయతీ కార్యదర్శి పై విచారణ జరిపి తగు చర్యలను తీసుకోగలరని,వారు కోరారు.

# డబ్ల్యూజెఐ కార్యవర్గానికి కోమటిరెడ్డి అభినందన



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, డిసెంబర్,30 :** వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శాతవాహన పట్టణ అభివృద్ధి సంస్థ (సూడా)చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అభినందించారు. డబ్ల్యూజెఐ అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి నేతృత్వంలో కార్యదర్శి గుడాల శ్రీనివాస్,కోశాధికారి చిటిమల్ల మహేందర్,సంయుక్త కార్యదర్శులు డి ఎస్ ప్రసాద్,రమేష్ తదితరులు మంగళ వారం తన నివాస గృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించడంలో తన వంతు సహకారం ఉంటుందని నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.పట్టణంలో అపరిస్కృతంగా ఉన్న జర్నలిస్టుల నివేషణ స్థలాల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రయోజనం చేకూరాలన్నది తమ ప్రభుత్వ అభిమతమని ఆయన తెలిపారు. డబ్ల్యూజేఐ కార్యవర్గం జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావచ్చుని, సాధ్యమె నంత మేరకు వాటి పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.డబ్ల్యూజేఐ నూతన కార్యవర్గం జర్నలిస్టుల సమస్యలతో పాటు,ప్రజోపయోగ కార్యక్రమాలు చేపడుతుందనే ఆశాభవం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ కార్యవర్గ సభ్యులు పులి సంతోష్ గౌడ్, రామకృష్ణ, నాయకులు మైలారం తిరుపతి పాల్గొన్నారు.

# నేర్చుకున్న విద్యను ఇస్లాం ధర్మ వ్యాప్తి కోసం ఉపయోగించండి

**-యువ ఆలీమాలకు మౌలానా ఖారీ రషీద్ అహ్మద్ అజ్మెరి పిలుపు**

**-కరీంనగర్ లో మదర్సా ఇస్లాహుల్ బనాత్ నిర్వహనలో ఖత్మే బుఖారీ ఆధ్యాత్మిక సదస్సు విజయవంతం**





**చురకలు ప్రతినిధి,కరీంనగర్, డిసెంబర్,30 :** ఇస్లామిక్ మదర్సాలలో హాపీజే ఖురాన్, ఆలీం కోర్సులను పూర్తి చేసుకున్న ముస్లిం విద్యార్థులు, తాము నేర్చుకున్న విద్యను ఇస్లాం ధర్మ అభివృద్ధికై, సమసమాజ శ్రేయస్సు కోసం పాటుపడేందుకు, ఇతరులకు విద్యాదానం చేయాలని గుజరాత్ కు చెందిన సుప్రసిద్ధ ఇస్లామీయ ధార్మిక పండితుడు మౌలానా ఖారి, రషీద్ అహ్మద్ అజ్మీరి ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. కశ్మీర్ గడ్డ లోని ఎమ్మార్ కన్వెన్షన్ లో ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ ఆధ్వర్యంలో మదర్సా ఇస్లాహుల్ బనాత్ లో ఆలిం కోర్స్ ను విజయవంతంగా పూర్తిచేసిన యువతులకు, మహిళలకు ఖత్మే బుఖారీ చివరి పాఠ్యాంశాన్ని బోధించి, ఆలీం కోర్సును పూర్తి చేయించారు. ఈఆధ్యాత్మిక బహిరంగ సదస్సు (జల్సా) పెద్ద ఎత్తున విజయవంతం అయింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ .మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ బ్రాంచ్ గా.. మదర్సా ఇస్లాహుల్ బనాత్ బాలికలు, యువతుల కోసం కరీంనగర్ పట్టణంలో స్థాపించి ఆధ్యాత్మిక రంగంలో ఇస్లామిక్ విద్యలో అగ్రగామిగా నిలిచిందన్నారు. మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ కరీంనగర్ ముస్లిం సమాజం సేవలో గత 40ఏండ్లుగా ఉన్నత స్థాయిలో సేవలు అందిస్తోందన్నారు. కరీంనగర్ ముస్లిం సమాజం ఆదరాభిమానాలతో, దాతల సహకారంతో, ఇతోధికంగా విరాళాలతో ఈ రెండు మదర్సాలు నిర్వహిస్తున్నామన్నారు. ఖురాన్ తర్వాత పెద్ద పుస్తకమైన ఖత్మే బుఖారీ కార్యక్రమానికి విచ్చేసిన వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో మదర్సా సిబ్బంది పాల్గొన్నారు.



## పేదింటి చావుకి, పెద్ద దిక్కుగా హెల్పింగ్ హ్యాండ్స్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 30 :** కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన వడ్లకొండ పెద్ద మల్లయ్య మృతిచెందగా హెల్పింగ్ హాండ్స్ వారు మరియు గుండారం మరికొంతమంది గ్రామస్తులు చేయూతనిచ్చారు.గుండారం గ్రామానికి చెందిన గౌడ సంఘం పెద్దమనిషి వడ్లకొండ పెద్ద మల్లయ్య గౌడ్ మంగళవారం మృతి చెందాడు,కడు పేదరికాన్ని అనుభవిస్తూ తుది శ్వాస విడిచిన వీరి దహన సంస్కారాలకి కూడా డబ్బులు లేని పరిస్థితిలో... హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్ గారిని సంప్రదించగా, దహన సంస్కారాలకి గాను 20,000/- అందించి,పూర్తి దహన కార్యక్రమాలకు, రైస్ బ్యాగ్స్ మరియు నిత్యావసరాలకి గాను అందించి, వారి కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్ అండగా ఉంటుంది అని తెలిపారు, ఈ కార్యక్రమంలో గీసగోని శ్రీనివాస్, గరిగంటి విష్ణు, మచ్చ గణేష్, వడ్లకొండ అభిరామ్ , వడ్లకొండ శంకర్, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు పాల్గొన్నారు. వీరితోపాటు గుండారం మాజీ ప్రజా ప్రతినిధులు వేద పార్టీల నాయకులు 22వేల రూపాయలను అందజేశారు.

## ఓసిపి టు ప్రాజెక్టు అధికారికి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 30 :** రామగిరి మండలం నగేపల్లి సర్పంచ్ కోండవేన రజిత ఆర్జి 3 ప్రాజెక్టు అధికారి రాజశేఖర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో మంగళవారం ఘనంగా సన్మానించారు. నాగేపల్లి సర్పంచ్ కొండవేన దివ్య(రాజిత) సుధాకర్ యాదవ్ లు గ్రామంలోని సి బ్లాక్ లో ముండ్లపోదలు, బ్యాక్ వాటర్ స్మశాన వాటిక వద్ద ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, వివిధ సమస్యలను పిఓ దృష్టికి తీసుకుపోవడం జరిగిందని దానికి సానుకూలంగా స్పందించి త్వరలోనే ఎలాంటి ఇబ్బంది కలగకుండా నాగేపల్లి సి బ్లాక్ లో ఉన్న సమస్యలను, పరిష్కరించేందుకు కృషి చేస్తానని, హామీ ఇవ్వడం జరిగిందని అమే తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండవేన ప్రభాకర్ యాదవ్ ,గద్దల శంకర్ కాటా అనిల్ నక్క హర్షవర్ధన్ పోలు రమేష్ కన్నూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మారుపేరు శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ డిసెంబర్ 30 :** అభివృద్ధికి మారుపేరు తెలంగాణ ఐటి, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల మంత్రి శ్రీధర్ బాబు అని గుమ్మనూరు గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్ పేర్కొన్నారు. మంగళవారం మంథని మండలం గుమ్మనూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.గుమ్మనూరు గ్రామ అభివృద్ధికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.